"ఊఁ—హబ్బా— నువ్విక్కణ్ణించి వెళ్ళవలూ— ఊఁ—వెళ్ళు" కసురుకుని కృష్ణమూర్తి మూలుగుతూ, కుడివైపు తిరిగి పడుకుని, శాలువా మొహంమీద కంటా లాక్కున్నాడు అతని కదలికకి మంచం కిరకిరమంటూ అటూ, ఇటూ ఊగింది తలకింద దిండు జారి నేలమీదపడింది

పట్టున ఆ దిండు తలకింద అమర్చి లేచి నిలబడింది ఊర్మిళ

వెలిగించిన కిరసనాయిలుదీపం మంట పెద్దదై, పొగతో గోడ మసిబారుతుంటే, నెమ్మదిగా వెళ్ళి దీపం బాగా తగ్గించి, ఇంకో గంటకి పుచ్చుకోవాల్సిన మోతాదు మందు గాజుగ్లాసుతో పోసి, కిటికీ గూట్లో పెట్టి పక్కగదిలోకి వెళ్ళికూచుంది

కిటికీలోంచి కనపడే నల్లని చీకటిలో ప్రపంచం అంతా లయమైనట్టుంది మంచు కన్నీళ్ళని నింపుకుని, పడమట రెండు నక్షత్రాలు మిణుకుమిణుకంటున్నాయి

ఊర్మిళ కళ్ళల్లో నీళ్ళు ఇంకిపోయాయి 'కష్టం' అంటే అంతా భయపడినట్టు, ఆమె 'సుఖం' అంటే భయపడుతోంది

—44వ పేజీ చూడండి



తని ఊగిసలాడిస్తోంది—శరీరాన్ని స్పృశించి, కిటికీ రెక్కమూసి, తలుపుట్టా చీరకొంగు తిప్పి, అందు రొంటిన దోపింది

మంచంమీద చంటిపిల్ల అటూ ఇటూ కదిలింది—మగతనిద్రలో. వచ్చి కూచుని జోకొట్టి, నిద్దరో గొట్టింది

దూరాన ఎవరిదో గడియారం పన్నెండు కొట్టింది నెమ్మదిగా లేచి, మధ్యతలుపు ఓరగా తీసి చూసింది కృష్ణమూర్తి మూలాగు నిలిచి పోయింది

అలమర్లో పడేసిన ఆఫీస్ ఫైళ్ళ 'జంతువు'లు, నిర్దాక్షిణ్యంగా గాండ్రిస్తున్నాయి—అతన్ని చూసి

ఎర్రటి పూలుకాలువ ముసుగులో నిద్రపోతున్న కృష్ణమూర్తి పొగువడ్డ క్రోధంలా—అన్పించాడు ఆమెకి

తలుపు దగ్గరపా జేర్లపెసి వెనక్కివచ్చి కూచుని ఆలోచిస్తోంది

*　　*　　*

ఒక్కొక్క ఆడపిల్ల పుడితే—ఆమె చుట్టూ అదృష్టం, ఆనందం గంతులు వేస్తాయి అదే ఊర్మిళ పుట్టిందనగానే—దురదృష్టం వెకిలినవ్వు ఆమెని పసితనంలోనే ఏడ్పించింది అందరూ ఆమెను చూసినప్పుడు కనుబొమలు ముడిచేవారే

కారణాలు కాకతాళీయాలు

మేనమామకి 'రణాలు' రెండేళ్ళు పెట్టిన బాధ ఈమె పుట్టుకతో అతణ్ణి మృత్యువు చేర్చింది—కనక ఊర్మిళ తల్లికి విరోధి

తను ఆడపిల్ల అయి పుట్టడం—అందులోనూ యాభయ్యోవడిలో గుండెలమీద కుంపటి'గా తండ్రికి విరోధి

ప్రపంచంలోకల్లా తనని ఎక్కువగా ప్రేమించాల్సిన ఇద్దరూ అలా దూరదూరంగా ఉన్నారు

ఎదిగిన ఇద్దరి కూతుళ్ళకోసం చేసిన అప్పు పెళ్ళి బాపతుది—ఇంకా ఎదురుచూస్తోంది మళ్ళీ కూతురా!

వెనక్కాల పడిఉండి, పుట్కకి పుట్టు ధాన్యం ఇచ్చే ఆస్తి లేదాయిరి

ఏదో—బతుకుని జీతంరాళ్ళ బరువుతో తూచి—కిందా మీదా పడి సంసారం లాక్కొస్తున్నాడు—ఆమె తండ్రి

అతను పెళ్లాన్ని తిడతాడు "మళ్ళా ఆడపిల్లని కన్నావ్!" అని ఆ తల్లి ఈ కూతుర్ని తిడుతుంది—ఏదో కోపంలో

'మాటలంటే అర్థంకాని' ఆ పసితనంలోనే, ఒకళ్ళ వొకళ్ళు కారణాలుగా సృష్టించుకు తిట్టు కుంటారు!

కాలంతోపాటు—మనిషి బుద్ధితోపాటు— తల్లి మరణంతో పాటు—

ఊర్మిళ పెరిగింది

నాలుగు గోడల మధ్యనించి 'జీవితం' ముందు రోజుల్లోకి—తన చుట్టూ ప్రపంచంలోకి ఊహలు కదులుతోంది

అమ్మ పోగానే అత్తయ్య వచ్చింది

అత్తయ్య భర్త పోయాడు ఆ మధ్యనే అత్తయ్య నాన్నకి చెల్లెలు—నాన్న తనకి శత్రువు ఆమెకి ఊర్మిళంటే ఎందుకో విపరీతమైన ఇష్టం ఆమెకి

# చివరకు మిగిలింది

23వ పేజీ తరువాయి

నాలు గొడలాల ఆస్తి, ఆ ఆస్తిని చూసిపెట్టే 'ఒంటరి' మరిది ఉన్నారు అతను నిజానికి ఆమె స్వంతమరిది కాదు తన భర్తకి చాలా దగ్గర మిత్రుడు ఆమెకి భర్తపోయేప్పుడు అతన్నిగురించి చెబుతూ—అతన్ని చూడమని ఒప్పచెప్పాడు అమాయకుడు పెళ్ళంటే పరమ ద్వేషం బ్రహ్మచారిగానే ఉండి పోయాడు నలభై ఏళ్ళు దరిదాపు వచ్చినా ఊర్మిళ అత్తయ్యకి మారుపేరు అమ్మ ●

అమ్మపోగానే ఎవరేనా, ఏమేనా అంటే, పరుగున వచ్చి, అత్తయ్యకడుపులో తలదాచుకు బావురు మనేది అత్తయ్యకళ్ళంట నీళ్ళు గిర్రున తిరిగేవి

అంత చిన్నతనంలో, గుండెజబ్బుతో నీరసంతో

---

దుస్తులు అమ్మే ఒక దుకాణంలో ఆరోజున వ్యాపారం బొత్తిగామందకొడిగావుంది. యజమాని దుకాణం బయటనుంచుని దారినపోయే పెద్దమనిషిని లోపలికి రమ్మని బలవంతం చేశాడు. "నా కెందుకయ్యా నీ చొక్కాలు! నాదగ్గరే సుమారు మూడు డజన్లు ఉన్నాయి" అన్నాడా పెద్దమనిషి.

"నగే బాగుంది! నేను మరొకమాట చెబుతా వినండి. మీ చొక్కాలన్నీ తెస్తే, ఈ దుకాణంలో భాగస్వామిగా చేర వచ్చు" యజమాని ఉదారంగా మాట ఇచ్చాడు.

ఎ. కృష్ణమూర్తి, (బందరు)

---

ఒళ్లోనాలే ఆ పసిదాన్ని చూసి, ఎవర్ని ఏమీ అన నిచ్చేదికాదు ఊర్మిళని

ఆమె కన్నీళ్ళు చూసినప్పుడు "అత్తయ్య అను కునేది—'మనిషిని మనిషి ప్రేమించడం' అంటే అర్థం చేసుకున్నానని

ఊర్మిళకి అర్థం అయింది—బాధని కడిగేసు కోవడం ఎట్లాగో

అత్తయ్య అభిమానించడంతో నాన్న విషం చిమ్మడం కొంతవరకూ తగ్గింది

ఎప్పుడో జ్ఞాపకం వస్తుంది గావును ఊర్మిళని కేకేస్తాడు, "చిట్టీ అన్నం తిన్నావా?" అంటూ. ఏకరి లోకం కాయితాల మధ్య నించో తలెత్తి.

"ఊ" అనేది దూరాన్నించే

*　　*　　*

ఊర్మిళ పెద్దదైంది. తను అందంగా ఉండ టాన్ని 'తక్కువతనం' సృష్టించుకు బాధపడుతుంది.

ఊర్మిళ అప్సరస కాదు. అలాగని కురూపికాదు. మధ్యమం. ఆమె నవ్వితే బుగ్గలు సొట్టలుపడవు. నడుస్తే బార్లెట్ షీట్ జారి కింద పడదు అంతా సామాన్యంగా సాగుతుంది

కొన్నేళ్ళు గడిచాయి హఠాత్తుగా ఓ రోజు చెప్పింది అత్తయ్య 'నీకు పెళ్ళ'ని, తలొంచి నవ్వి 'ఛా' అంది

చిన్నతనంలో అమ్మతో ఒకటి రెండు పెళ్ళి ళ్ళకి వెళ్ళిన సంగతి జ్ఞాపకం వచ్చింది ఆమెకి

తలంబ్రాలూ సన్నాయీ .... నవ్వుకోడం... పన్నీరుబుడ్లు బట్టలూ . కళ్ళముందే పొగలో హోమాలు చెయ్యడం ఇంతమటుకే తెలుసు పెళ్ళంటే పది పేడేళ్ళు దాటిన ఊర్మిళకి! ప్రత్యే కత ఏమీ కన్పించలేదు ఆమె బుద్ధికుశలతలో

తను పెద్దవాళ్ళమధ్య కూచున్నప్పుడు విన్న విషయాలే తెలుసు—ఆమెకి సంప్రదాయం . .. నోములూ. వ్రతాలూ పూజలూ . .. మళ్ళా . అంతే అంతే

*　　*　　*

పందిళ్ళూ పాకలూ . బ్రాహ్మలూ పువ్వులూ నవ్వులూ పెద్దలూ బట్టలూ తలంబ్రాలూ—

"అయింది పెళ్లి" అన్నాయి

కృష్ణమూర్తి కొర కొర చూశాడు.

కళ్ళకి పెట్టిన కాటుకలో చూపుల్ని కరిగించు కుని—తలొంచుక్కూచుంది

కృష్ణమూర్తికి అత్తయ్య తల్లి కాదు

కాని అత్తయ్యకిమాత్రం అతను కొడుకులాంటి వాడు ఎక్కడో చదివాడు పెద్ద చదువు అబ్బలేదు అతని బీదస్థితిలో చదువు చెప్పించింది అత్తయ్య

అత్తయ్య కతను కొడుకు

అతనికి ఆమె ఎంతంటే అంత

తన ఒక్తిలో అతనికి ఏదో కొంత ముట్టజెబు తుందని అందరి వదంతి

అతని అంతర్యంలో కోరికా అదే

స్కూలు ఫైనలు—తాలూకాఫీసులో గుమస్తాగా "సెలెక్ట్'యి జేరాడు ఫైనలులో 'స' కారం లోపింత జేసి, వాటిల్లో మునిగిపోయాడు

*　　*　　*

కాలం గిరగిర తిరిగి నాన్ననీ, అత్తయ్యనీ కూడా తెరమరుగుల్లోకి లక్కుపోయింది

ఇప్పుడు ఊర్మిళ వంటరిది

కృష్ణమూర్తి ఊహ కొంత మోసపోయింది. అత్తయ్య పోయేటప్పుడు ఓ ఐదువందలిచ్చి పోయింది—అంతే

అతనికి కాలం ఆగినట్టయింది చదివింది స్కూలు ఫైనలు చేసేపని గుమాస్తా ముందు జీవితందారి నరకంలోకి దారితీస్తోందా! — భయ పడ్డాడు

ఊర్మిళ అతనికి భార్య

కోపంగా చూస్తాడు అసహ్యించుకుంటాడు.

ఆమెబతుకుని వేళాకోళం చేస్తాడు అతనికి ఊర్మిళ ఇష్టంలేదు అత్తయ్య ఇచ్చే ఆస్తికి ఈమె 'మూచన' అతనికి, అంతే

త్తి లేదు. మానని బతుకుగా.

ఊర్మిళ అత్తయ్య 'నువ్వు దీన్ని చేసుకోవాలి' అని ఆజ్ఞాపిస్తే కాదనే శక్తి లేదు తన అయిష్టతని ప్రకటించలేదు. లోపల చెయ్యి పురుగు గాంగ్రీన్ లా లోపలి వ్యతిరిక్తత బైటికి కన్పడనీకుండా నవ్వు తెచ్చుకుని

"పెద్దలమాట మన్నించాలి గదండీ" అంటాడు.

ఊర్మిళకి చెప్పుకోవడానికి అత్తయ్యలేదు ఇంకె వళ్ళతో అన్నా—

"ఆఁ—ఏదో సంసారం అన్నాక ఒడుదుడుకులు లాక మానవులేమ్మా" అని తోసిపారేస్తారు. "పద్దు కుపోవా అంటారు"

జీవితాన్ని బాధకిచ్చేసుకుని, శరీరాన్ని కృష్ణమూర్తి కిచ్చేసుకుని, తన స్వంత ఆలోచనకి "గోరీ" కట్టేసుకుని బతుకుతోంది ఊర్మిళ—పాపం ఊర్మిళ.

ఆమె కన్నీళ్ళని చీకటి మింగి మరింత నల్లనైంది.

* * *

ఊర్మిళ చెయ్యికింద తంటపిల్ల చెంబ్యనడి, పిల్ల "ఖంయ్"మని ఏడు పందుకుంది

ఆమె ఉలికిపడింది. ఆయాసం వస్తోంది నిద్ర లేకపోవడంమూలాన నీరసం వస్తోంది పట్టీ పట్టీ మగతనిద్ర పిల్ల ఏడుపుతో ఎగిరిపోయింది.

ఒళ్ళో వేసుకు పాలిస్తూ, ఊరుకోబెట్టింది పక్కగదిలోంచి కృష్ణమూర్తి కంఠం ఖంగున విన్పించింది

"వెధవ పిల్లలూ.. దిక్కుమాలిన స్వంతానూ... ఛీ ఛీ"

"అమ్మో. చచ్చాను ఈ దిక్కుమాలిన గ్లాసు కిటికీలో తగలెట్టమని ఎవరన్నారూ?"

గ్లాసు గోడకి కొట్టుకుని, "క్లింగ్ క్లాంగ్" మని ముక్కలైంది

పిల్లని చప్పున మంచంమీద పడేసి, కృష్ణమూర్తి గదిలోకొచ్చి మంచంమీద కూచుని—

"ఏమండీ—దెబ్బ తగల్లేదుగదా—రాత్రి తీసుకోవాల్సిన మోతాదు చేతికందుబాటులో ఉంటుందని కిటికీలో పెట్టాను కాళ్ళు రాయమంటూరా" అంటూ కాళ్ళ దగ్గర కూచుంది కాళ్ళు విసిరి కొట్టాడు వెళ్ళి అలమరమీద పడింది తలుపు తలకి కొట్టుకుంది చర్మంలేగి మంటపెడుతోంది నుదుటికి చెయ్యి అద్ది బయట అలమర్లో కొబ్బరినూని పులిమింది చిమచిమలాడుతోంది

నిత్యజీవితంలో 'బాధ' ఒక భాగం అయిపోవడం మూలాన్న ఆమెకి కొత్త-అనిపించలేదు

తనంటే ఎందుకంత ద్వేషమో తెలీదుకద ! ఇన్నాళ్ళూ కూడా!

అడిగే శక్తి లేదు జరిగేది తెలుసు అడిగినా అనుభవించడమే—అంతే తనమీద ఇష్టంలేకపోతే, తనకంటే అందమైన భార్య కావాల్సనుకుంటే ఆ విషయం ఖచ్చితంగా 'పెద్దలతో' చెప్పే ధైర్యం లేదు స్వతస్సిద్ధమైన కోప స్వభావం కొంత, చాలీచాలని జీతం కొంత, ఇవన్నీ కలిసి ఊర్మిళని బాధించడం మదింత

రాత్రి గడుస్తోంది రేపు వస్తోంది ఆశ దూరాన చుక్కలా మెరుస్తోంది—అతను మారతాడని కాని మళ్ళీ—చీకటి. కాలం తిరుగుతుంది — స్వభావం తిరుగుతుంది—మనస్తత్వం మారుతుంది—! ఆచారం మారుతుంది.

పాత బతుకులు మరిగిపోతాయ్. కొత్త బతుకులు విదుగుతుంటయ్. ప్రపంచం వెలుగు, చీకట్లమధ్య అయిపోతుంటుంది.

* * *

"ఊర్మిళా. ... ఊర్మిళా"

కృష్ణమూర్తి కేకేశాడు —ఏనాడూ చూపించని ఉత్సాహంతో.

ఆమె భయపడుతూ, భయపడుతూ పెరట్లోంచి వచ్చి నుంచుంది—గుమ్మంవార.

"ఏమండీ పిల్చారా!" అంటూ.

గళ్ళచీర చూసింది.

మొహం నీరసించింది

కృష్ణమూర్తి ఇదేం చూట్టల్లేదు.

"మాట ఇట్టారా—చూడు" చీర పాకెట్ అందిచ్చాడు. "మర్చిపోయావా! ఇవాళ నీ పుట్టినరోజు. సాయంత్రం సినిమాకి వెళదాం—లే" అంటూ.

ఆశ్చర్యపోయింది

జీవితానికి—ఈ ఐదేళ్ళ జీవితానికి మొదటి సారిగా అతణ్ణించి పొందిన ఆ ప్రేమకి!

అనుమానంగా చూసింది.

తలొంచుకు నిలుచుంది

ఊర్మిళ మాట్లాడకపోతే తెల్లబోయి దగ్గరగా వెళ్ళి లాలిస్తాడు—మునివేళ్ళతో

వెయ్యి నయాగరాలు ఆమె కళ్ళల్లో ప్రవహించాయి

అతను దగ్గరగా రాగానే, రెండు చేతులూ, మెడ చుట్టూ బిగించి, అతని గుండెలమీద తల ఆన్చి బావురుమంది

కృష్ణమూర్తి ఊగిపోయ్యాడు అతని కళ్ళల్లోనూ నీళ్ళు తిరిగాయి. లోపలి మానవత్వం పొడిచింది ఆ మధ్యాహ్నం జరిగిన సంఘటన జ్ఞాపకం వచ్చింది

ఊర్మిళ అత్తయ్య, మరిదికి తన ఆస్తి నాలుగోవంతూ, అతని జీవితకాలంపాటూ అనుభవించడానికీ, అతని అనంతరం తన కొడుకుతో సమానమైన కృష్ణమూర్తికి ఆ ఆస్తి సంక్రమించాలని రాసింది విల్లులో

ఆ ఒంటరి 'మరిది' మరణించాడు తాముళ్ళు ఆ విల్లు తాలూకు 'కార్యక్రమం' అంతా పూర్తయి అలోచానించి కృష్ణమూర్తి వశమయింది ఆ ఆస్తి

హఠాత్తుగా ఊర్మిళ అమాయకపు మొహాం స్ఫురించింది—అతనికి.

చీర కొన్నాడు. ఇంకా ఏవేవో కొన్నాడు ఇక్కడ డబ్బు లేకపోయినా, అప్పు చేసి.

ఆమె పుట్టినరోజని బొంకాడు

ఇన్నేళ్ళు అంతర్గతంగా ప్రవహించిన ఆమె బాధ పొంగి, కృష్ణమూర్తి బుద్ధిని ముంచేసింది గిలగిలలాడాడు.

ఆస్తి అతనికి వచ్చింది.

ఊర్మిళ అతని గుండెలమీద తల ఆన్చి బతుకు బరువుని మరిచిపోయింది ఆమెకి కృష్ణమూర్తిలోని ఆ ఆనందానికి కారణమైన వెనకరహస్యం అక్కర్లేదు. కృష్ణమూర్తి ఇన్నాళ్ళూ హింసించిన హింస ఆ ఒక్క ప్రేమాస్పదమైన పలకరింపుతోనూ ఆమెలోంచి దూరమైపోయింది.

ఆమె కోరేది ఒక్కటే

జీవితంలో ఆ ఆనందమయమైన ఆ ఒక్క క్షణాన్ని, మరికొంచెం విశాలం చెయ్యమని.

ఆమెకళ్ళు మూతలుపడ్డాయి దగ్గరగా—ఏనాడూ పొందని క్షణం ఆదరణకి

ఊగిపోయింది ఆ మధ్యాహ్నపు ఎండ వేడిగా లేదు ఆ కృష్ణమూర్తిలో ద్వేషం, కోపం లేవు. ఆ ఊర్మిళలో మార్పులేదు చిప్పటి చిరునవ్వు. గుండెల్లో నొప్పి 'కలుక్కు'మంది. అంతే

జరిగిందల్లా ఒక్కటే

ఆమె హృదయం పట్టని ఆనందం స్వర్గాన్నందుకుంది గట్టిగా నిట్టూర్చింది

కృష్ణమూర్తి బావురుమన్నాడు. పసిపాప కళ్ళు కదిల్చి, అమ్మ మొహంమీద చేతులో రాసింది

కృష్ణమూర్తి మూగవోయాడు ఊర్మిళ చిరునవ్వు గాలిలో కలిసి, చిట్టిపాపని ముద్దు పెట్టుకుంది

గమనం ఆగిపోయింది.

వెలుగు చీకటిలో లయమైంది

చివరకు మిగిలింది—కృష్ణమూర్తి ఆస్తి ★

